WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

3-1-2025



# వరహవతారంలో భద్రాద్రి రామయ్య

**భద్రాచలం జనవరి 2 (మహా):** భద్రాచలం సీతారామ చంద్ర స్వామి వారి దివ్య క్షేత్రంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలుగురువారం మూడో రోజు కు చేరుకున్నాయి. స్వామివారు వరాహవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

03





# ప్రతి ఒక్కరి ఆశ... ఆకాంక్ష నెరవేరాలి

**నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలి**

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- క్యాంపు కార్యాలయంలో నూతన సందడి

ప్రతి ఒక్కరి ఆశ.... ఆకాంక్ష నెరవేరాలని, అందరీ జీవితాల్లో నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలని దేవుణ్ణి కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

03

# చిగురించిన ఆశలు...!

02





## రైతు భరోసా కు రంగం సిద్ధం

- ఈనెల ఐదు నుండి దరఖాస్తుల స్వీకరణ
- 2 లక్షల 45 వేల మంది రైతులకు చేకూరనున్న లబ్ధి

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నా అన్నదాతకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సంక్రాంతి పర్వదిన నాడు రైతుల ఎకౌంట్లోకి రైతు భరోసాన్నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఖమ్మం జిల్లాలో రెండు లక్షల 50వేల మంది రైతులకు రైతు భరోసా చేయూతనివ్వనుంది.

ఖమ్మం, మహా



# మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు

- 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం తట్టుకునేలా రిటైనింగ్ వాల్
- రాబోయే వరదల నియంత్రణకు చర్యలు
- జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

02

# చిగురించిన ఆశలు!



## రైతు భరోసాకు రంగం సిద్ధం

**ఖమ్మం, జనవరి 2 , మహా:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నా అన్నదాతకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సంక్రాంతి పర్వదిన నాడు రైతుల ఎకౌంట్లోకి రైతు భరోసాన్నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఖమ్మం జిల్లాలో రెండు లక్షల 50వేల మంది రైతులకు రైతు భరోసా చేయూత నివ్వనుంది. యాసంగి పంటల సాగులో నిమగ్నమైన రైతులకు ఈ సహాయం ఎంతో ఉపయోగ పడేలా ఉన్నదని చెప్పవచ్చు.ఖమ్మం జిల్లాలో మొత్తం ఐదు లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేస్తున్న రైతులలో చాలా మంది చిన్న, సన్నకారు రైతులు. వీరిలో ముఖ్యంగా వరి, పత్తి, మిర్చి పంటలు సాగుచేసే రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. పంట పండించే భూములున్న రైతులకే ఈ పథకం వర్తించనుంది. అయితే, ఇన్‌కమ్ టాక్స్ చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, భూస్వాములు, ప్రజా ప్రతినిధులు ఈ పథకం లబ్ధి నుంచి తప్పుకోనున్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం కొత్తగా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు. జనవరి 4న కేబినెట్ భేటీ అనంతరం దీనిపై అధికారిక ప్రకటన వెలువడింది .దరఖాస్తుల ప్రక్రియ జనవరి 5 నుంచి జనవరి 7 వరకు కొనసాగనుంది. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రైతుల నుండి అధికారులు దరఖాస్తులు తీసుకొని వెంటనే ఆన్లైన్లో నమోదు చేస్తారు. ఎన్ని ఎకరాలు మేరకు పంట సాగు చేశారు, ఎన్ని ఎకరాల విస్తీర్ణం ఖాళీగా ఉందో అనే విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిక ఇస్తారు. రైతులు ఎన్ని ఎకరాల్లో ఏ ఏ పండుగ సాగు చేశారు తెలుసుకోవడంతో పాటు , ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఎంతమంది రైతు లు అర్హులవు తారో ఈ నివేదిక ద్వారా తెలియనిది. వారం రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి, జనవరి 14న రైతులకు భరోసా అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. సబ్ కమిటీ సమావేశంలో పథకం అమలుకు సంబంధించిన ప్రతిపాదనలపై మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చర్చించారు. చిన్న రైతులకు ప్రత్యక్ష లబ్ధి చేకూర్చేలా పథకం రూపకల్పన చేశారు. మధ్యవర్తిత్వాన్ని పూర్తిగా తొలగించి, రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఆర్థిక భరోసా పెరగడంతో పాటు వ్యవసాయ రంగానికి మద్దతు పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా రైతులకు ఈ పథకం మేలు చేకూర్చే అవకాశం ఉండడంతో, రైతు సమాజం ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నది.

## చైనా మంజా అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు



**కొత్తగూడెం, జనవరి 02, మహా:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు కొత్తగూడెం పట్టణం లో నిషేధిత చైనా మాంజల అమ్ముతున్నారనే సమాచారం మేరకు గురువారం కొత్తగూడెం 3 టౌన్ సిఐ శివప్రసాద్, ఎస్సై లు బి.పురుషోత్తం, జి. మస్తాన్ లు వారి సిబ్బందితో కలసి చిన్న బజర్, పెద్ద బజార్ఏరియాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పెద్దబజార్ లో గల పవన్ టాయ్స్ , షాప్ మాంజచారక్–30 బండిల్స్, త్రెడ్ రోల్ 10 ప్యాకెట్స్, పవన్ జనరల్ మర్చంట్లో మాంజ 14 బండెల్స్ లను పట్టుకుని సీజ్ చేసి తగు చర్య నిమిత్తం వారిపై కేసు నమోదుచేసినట్లు వారు ప్రకటనలో తెలిపారు. సీజ్ చేసిన నిషేధిత చైనా మాంజల విలువ రూ 9100/–లు ఉంటుందని తెలిపారు. చైనా మాంజ వాడకమనేది ప్రజల ప్రాణాలకు, వాహన దారులకు, పక్షి జాతికిప్రమాదకరము, కావున ప్రభుత్వం వారిచే నిషేదింప బడిన చైనా మాంజల అమ్మకాలు జరిపితే వారిపై కఠినచర్యలు తీసుకొనబడును.

## పోదెంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నవీన్



మణుగూరు, జనవరి 02, మహా : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అడవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య జన్మదినం సందర్బంగా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు పిరినాకి నవీన్ అధ్యక్షతన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోదేం వీరయ్యను పుష్పగుచ్చాముతో సన్మానం చేసి జ్ఞాపికను అందచేసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. కోర్స ఆనంద్,ఎం.డి రహీం పాషా,తమ్మిశెట్టి సాంబశివరావు, పల్లం నాగేశ్వరావు,సాదిని సీతయ్య పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన క్రీడాకారులు



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ 2024 క్రీడా పోటీల లో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకా రులు సత్తా చాటారు. సీఎం కప్ 2024 లో భాగంగా జవహర్లాల్ నెహ్రూ క్రీడా ప్రాంగణం హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు 86 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. మొత్తం అథ్లెటిక్ విభాగంలో స్వర్ణ పథకాలు 12, వెండి పథకాలు 05 మరియు కాంస్య పథకాలు 11 సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించి, రాష్ట్రస్థాయిలో జిల్లాకు పేరు తెచ్చిన అథ్లెటిక్ క్రీడాకారులను, క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి ని,అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, మహిళలలో ఆర్చరీ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను కలెక్టర్ పాటిల్ అభినందించారు.

## మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు





**ఖమ్మం, జనవరి 2, మహా:** మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్., డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎంత భూ సేకరణ చేయాలి, వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు.

**ఖమ్మం, జనవరి 2:మహా:** నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియా లని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు.గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా

## నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలి



కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ నూతన సంవత్సరం సందర్భంగా అదనపు కలెక్టర్‌లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి కేకును కట్ చేసారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సాంస్కృతిక సారథి కళాకారులు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతీ ఉద్యోగి ప్రాధానం ఇవ్వాలి





**భద్రాద్రి కొత్తగూడెం, మహా :** సింగరేణిలో పని చేస్తున్న ప్రతీ ఒక్క ఉద్యోగికి సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు లభిస్తున్నాయని.. మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతున్న సంస్థ భవిష్యతే ప్రతీ ఒక్కరికీ ప్రథమ ప్రాధాన్యం కావాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన 8 గంటల పాటు అంకితభావంతో పనిచేయాలన్నారు. నూతన సంవత్సరం నేపథ్యంలో గురువారం సింగరేణి భవన్ లో ఉద్యోగులందరినీ ఉద్దేశించి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో ఆర్డినేషన్ శ్రీ ఎస్డి.ఎం.సుభానీ, జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, జీఏ సోలార్, సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
3-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ప్రతి ఒక్కరి ఆశ... ఆకాంక్ష నెరవేరాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం , జనవరి 02, మహా:** ప్రతి ఒక్కరి ఆశ.... ఆకాంక్ష నెరవేరాలని, అందరీ జీవితాల్లో నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలని దేవుణ్ణి కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సందడి నెలకొంది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సహా ఇతర జిల్లా ఉన్నతాధికారులు, కిందిస్థాయి అధికారులు, వివిధ హెరీదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, రాజకీయ, వ్యాపార, వాణిజ్య ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మంత్రిని కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు మీడియా సంస్థలు, సంఘాలు, వ్యాపార సంస్థలకు చెందిన డైరీలను, క్యాలండర్ లను పొంగులేటి ఆవిష్కరించారు.





## జనవరి 4న జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం, జనవరి 2:మహా:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అయిన క్రెడిట్ యాక్సెస్ గ్రామీన్ లిమిటెడ్ కంపెనీలో ట్రైనీ కేంద్ర మేనేజర్ గా ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 4న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 50 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఎంపిక కాబడిన వారికి 12 వేల నుండి 17 వేల వరకు వేతనం ఉంటుందని, 18 నుండి 28 సంవత్సరాల వయస్సు గల పురుషులు, 18 నుండి 35 సంవత్సరాల మహిళ అభ్యర్థులు అర్హులని, ఎస్.ఎస్.సి., ఇంటర్, ఐ.టి.ఐ. ఏదేని డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన వారు, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు.

## పెన్షనర్స్ డే పురస్కరించుకుని డైరీ ఆవిష్కరణ

**ఖమ్మం సిటి, జనవరి 2:మహా:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు సీనియర్ పెన్షనర్లకు సన్మానం కార్యక్రమం శుక్రవారం జరుగనుంది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పరిశపుల్లయ్య పెన్షనర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. తెలంగాణ జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షుడు అర్విణి రాజేంద్రబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వి. నరసింగరావు హాజరుకానున్నారు. గురువారం జరిగిన సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు భాస్కరాచారి, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, రామనాధం, కార్యదర్శులు అల్లిక నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# లాభదాయకంగా నడపాలి

## డిమాండ్‌కు అనుగుణంగా మెనూ ఏర్పాటు చేయాలి

**కలెక్టరేట్ ఆవరణలో క్యాంటీన్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్**

**ఖమ్మం, జనవరి 2:మహా:** ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి పరిశీలించి క్యాంటీన్ లో కూర్చొని టీ త్రాగారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, క్యాంటీన్ నిర్వాహకులతో, డిఆర్డిఓతో మాట్లాడుతూ, ఇందిరా మహిళా క్యాంటీన్ వద్ద పాత్రలు కడిగేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో కలెక్టరేట్ ఉద్యోగుల డిమాండ్ ప్రకారం మెనూ ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు అందిస్తున్న సేవలు, భోజనం నాణ్యత, రుచిపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటు లోటుపాట్లు లేకుండా క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని తెలిపారు.కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు రెండవ అంతస్తులో క్యాంటీన్ ఉన్నట్లు తెలిసే విధంగా కలెక్టరేట్ ఆవరణలో, బస్ స్టాప్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ లో బయటి భోజనం అనుమతించరాదని, ఉద్యోగులు తమ వెంట



తెచ్చుకున్న భోజనాన్ని వారికి కేటాయించిన భోజనశాలలో కూర్చొని తినే విధంగా సూచించాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొవుద్దీన్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డుకు సన్మానం



**ఖమ్మం క్రైమ్, జనవరి 2, మహా:** ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డు బి. వెంకన్న ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సుశీల్ సింగ్, హెూంగార్డ్ ఆర్ ఐ సురేష్, ఖమ్మం జిల్లా హెూంగార్డ్ ఆఫీసర్ సంక్షేమ సంఘం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ



**తిరుమలాయపాలెం, జనవరి 2, మహా:** తిరుమలపాలెం మండలం సుద్ధవాగు తండాకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బానోత్ మల్లికార్జున్‌ను ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. బిఆర్ఎస్ కార్యకర్తపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు జిల్లా పోలీసు అధికారులను కోరారు. గ్రామాల్లో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టి బిఆర్ఎస్ కార్యకర్తలకు రక్షణ కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, తిరుమలపాలెం మండల పార్టీ అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, బానోత్ రవి, ముత్యాల అప్పారావు, మహర్షి కొల్లిపర తదితర నాయకులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ కార్మికుల వేతన ఒప్పందం జీవో విడుదల చేయాలి: టియుసిఐ

**ఖమ్మం అర్బన్, జనవరి 2 , మహా:** సివిల్ సప్లయ్ హమాలీల వేతన ఒప్పందం అక్టోబరులోనే పూర్తయినప్పటికీ సంబంధిత జీవోను రాష్ట్ర ప్రభుత్వం ఇంకా విడుదల చేయలేదు. దీనిపై నిరసన వ్యక్తం చేస్తూ రెండు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న సివిల్ సప్లయ్ కార్మికులకు మద్దతుగా ఖమ్మం సివిల్ సప్లయ్ కార్యాలయం ఎదుట గురువారం టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాసులు పాల్గొన్నారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మికుల సమ్మె న్యాయమైనదని, ఐక్యతతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. వేతన ఒప్పందానికి సంబంధించిన జీవోను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి పెద్ద స్థాయి పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.సివిల్ సప్లయ్ కమిషనర్ సమ్మె పరిస్థితిని పరిశీలించి, కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం ఏరియా అధ్యక్షులు మూలకలపల్లి లక్ష్మీనారాయణ, తెలంగాణ ప్రగతిశీల మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సభ్యులు బొమ్మకంటి రమేష్, నాయకులు రెడ్డి, వీరబాబు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే జారే

**అశ్వారావుపేట/దమ్మపేట, జనవరి 2, మహా:** దమ్మపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించి, ప్రజల సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై సిబ్బందిని ప్రశ్నించారు. ఈ సందర్శన సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచనలు ఇచ్చారు. పోలీస్ శాఖ పనితీరును మెరుగుపరచడంలో అవసరమైన సౌకర్యాలు, రిసోర్స్‌లు అందజేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సందర్శనలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## వరహవతారంలో భద్రాద్రి రామయ్య



**భద్రాచలం జనవరి 2 (మహా):** భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దివ్య క్షేత్రంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు గురువారం మూడో రోజుకు చేరుకున్నాయి. స్వామివారు వరాహవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం స్వామివారి ఉత్సవ మూర్తులకు బేడా మండపంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం స్వామి వారిని వరాహవతారంలో అలంకరించి భక్తుల దర్శనం బేడా మండపంలో వేంచేపు చేశారు. అతనిపై స్వామివారి మూలమూర్తులకు రాజ భోగం నిర్వహించి, వరాహరూపుడైన రామయ్యకు ప్రత్యేక పూజల అనంతరం స్వామివారిని ప్రత్యేక పల్లకిలో మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద భక్తుల దర్శనం కోసం ఉంచారు. సాయంత్రం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు, భక్తుల జయ జయ ద్వానాల నడుమ స్వామి వారికి రాజవీధిలో తిరువీధి సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భారీ పడవల స్వామివారికి మంగళ నీరాజనాలు పలికారు.

FOLLOW: @ANNTELUGU
3-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## విలువిద్యలో పథకాలు సాధించిన లోహిత శ్రీ

అశ్వారావుపేట/దమ్మపేట, జనవరి 2 మహా: దమ్మపేట మండలం పట్వారిగూడెంకి చెందిన కనకం సతీష్, రమాదేవి దంపతుల కుమార్తె కనకం లోహిత శ్రీ సీఎం కప్ క్రీడల్లో తన అద్భుత ప్రతిభతో ఆకట్టుకుంది. ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో విలువిద్య విభాగంలో పోటీ చేసి గోల్డ్, సిల్వర్ మెడల్స్‌ను సాధించింది. చిన్న వయసులోనే ఈ మహత్తర విజయంతో లోహితశ్రీ గ్రామస్థులను గర్వపడేలా చేసింది. ఆమె క్రీడా ప్రతిభపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ విజయంతో దమ్మపేట మండలం మరోసారి క్రీడారంగంలో పేరు తెచ్చుకుంది.





# బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

## చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు: జిల్లా ఎస్పి రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం మహా: జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్–%శ×% లో భాగంగా పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, అధికారులతో గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం, పాల్వంచ,భద్రాచలం, ఇల్లందు, మణుగూరు లో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్బంగా ఆయన తెలిపారు. ఆపరేషన్ –స్మైల్ %శ×% కి సంబందించిన అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్–%శ×% పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ – %శ్రీ% కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,18సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో, హొటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయబడిన పిల్లలను, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హెూమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని,ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాద్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ స్మైల్ టీంలు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి: చావ రవి



బోనకల్, జనవరి 2, మహా: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మానిఫెస్టో లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం బోనకల్ వచ్చిన సందర్భంగా రంగారావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రవి పాల్గొని మాట్లాడారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అధికారంలోకి రావడానికి మాత్రమే కాదని వచ్చిన తర్వాత అమలు చేయాల్సిన బాధ్యత కూడా ఉంటుందన్నారు.ఈ సమావేశంలో టియస్ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే రంజాన్ జిల్లా కార్యదర్శి,జి రామకృష్ణ,సీనియర్ నాయకులు నెల్లూరి వీరబాబు,మండల నాయకులు సద్దా బాబు,ఉపాధ్యక్షుడు మండల ఉపాధ్యక్షులు పి. గోపాల్ రావు, జి కమలాకర్,కే వెంకట రత్నం పాల్గొన్నారు.

## భక్తరామదాసు జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి



నేలకొండపల్లి, జనవరి 2 మహా: భక్తరామదాసు జయంతి ఉత్సవా లను ప్రభుత్వమే నిర్వహించా లని సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...స్థానిక రామదాసు మందిరంలో జరిగే ఉత్సవాలలో ప్రవేట్ వ్యక్తుల ప్రమేయం ను నివారించాలని సూచించారు. ఉత్సవాల పేరుతో చందాలు వసూలు చేయటం సరికాదని అన్నారు. మందిరం ను ప్రభుత్వం దత్తత తీసుకున్న తరువాత కూడ ప్రవేట్ వ్యక్తులు కార్యక్రమాలు నిర్వహించటం సబబు కాదని పేర్కొన్నారు. నూతన ఆడిటోరియంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం సిటి, జనవరి 02, మహా: ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను గురువారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారులకు.. మొత్తం రూ. 3.34లక్షల మేరకు లబ్ధి చేకూరింది.

## రైతు సమస్యల పరిష్కారానికి జనవరి 9 డిమాండ్ డే



ఖమ్మం సిటీ, జనవరి 2, మహా: అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి పిలుపు మేరకు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జనవరి 9ను డిమాండ్ డేగా నిర్వహించాలని తీర్మానించారు. ఖమ్మం జిల్లా రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో రైతుల కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేయాలని, అన్ని పంటలకు న్యాయమైన మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, కొల్లేటి నాగేశ్వరరావు, పాశం అప్పారావు, కీళ్లూరు లక్ష్మణ్, కుర్ర ఎంకన్న, మారుతి మల్లయ్య, బానోతు శంకర్ పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా బైకు దొంగల అరెస్ట్

నెలకొండపల్లి, జనవరి 2 మహా: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి సూర్యాపేట జిల్లా కోదాడ ప్రాంతాల్లో దొంగతనాలు దొంగతనాలకు పాల్పడ్డ అంతర్ జిల్లా బైకు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు.సిఐ సంజీవ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాలు తనికి చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు నేలకొండపల్లి మండలం బొదులబండ గ్రామానికి చెందిన చల్లా నవీన్ దండగుల వీరబాబు అనంతు నాగేంద్రబాబు అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నట్లు అనంతరం లోతుగా విచారణ చేయగా వారు వాహనాలను దొంగతనం చేసి విక్రయించే ముఠాగా గుర్తించారని వారి వద్ద నుండి ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ముగ్గురు నిందితులను పట్టుకోగా ముజ్జుగూడెం గ్రామానికి చెందిన రేపాకుల గాంధీ(మెకానిక్)అనే నిందితుడు పరారీలో ఉన్నట్లు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు.

## మండలంలో సూపర్ చెక్ ఇళ్ల సర్వే

నేలకొండపల్లి, జనవరి 2 మహా: మండలం లోని ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్ సర్వే ను నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య నిర్వహించారు. గురువారం మండలం లోని తిరుమలాపురం, కొత్తకొత్తూరు, ఆజయ్ తండా, ముజ్జుగూడెం, అనాసాగారం, సదాశివాపురం గ్రామాలలో సూపర్ చెక్ సర్వే ను చేపట్టారు. స్వయంగా దరఖాస్తుదారుల తో మాట్లాడి...వివరాలు సేకరించారు. గతంలో సర్వేలో ఇచ్చిన వివరాలలో తేడాలు ఉన్నాయా లేదా అని సమీక్షించారు. ఫోటోలను కూడ ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ లో బంధించారు.

## ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్రాత పుస్తకాల పంపిణీ

పెనుబల్లి, జనవరి 2: మహా: రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా దంపతులకు కళాశాల అధ్యాపకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం, జనవరి 2 , మహా:** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గురువారం సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీయుడబ్ల్యూజే) 2025 మీడియా డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎస్. హరీష్, దేవులపల్లి అమర్, ఐజేయు మాజీ అధ్యక్షులు, కే. విరాహత్ అలీ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. రాంనారాయణ, ప్రధాన కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప కార్యదర్శి కల్యూరి రాములు తదితరులు హాజరయ్యారు.



### మంత్రికి శుభాకాంక్షలు అందజేత

నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి హౌసింగ్, సమాచార, స్టాంప్స్ , రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు శుభాకాంక్షలు అందజేశారు. స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎస్. హరీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ పర్యటన

**ఖమ్మం , జనవరి 2, మహా:** ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్నారు.సుజాతనగర్ లో నాయకులగూడెం గ్రామాన్ని సందర్శించి అభివృద్ధి అవసరాలపై సమీక్ష జరపనున్నారు. అక్కడే సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించనున్నారు. పాల్వంచ పట్టణంలోని ప్రభాత్ నగర్ వద్ద హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. పాండురంగాపురం ప్రాంతంలో బీటీ రోడ్ల నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన జరుగుతుంది.లక్ష్మీదేవిపల్లి లోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద రైఫిల్ షూటింగ్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించనున్నారు. చాతకొండ వద్ద ఆరవ బెటాలియన్ కోసం బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతంలో ఇందిరా మహిళా శక్తి ఫుడ్ కోర్టును సందర్శించనున్నారు. రైల్వే స్టేషన్ పరిసరాల్లో విస్తరించిన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుంది. గణేష్ టెంపుల్ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించనున్నారు. రఘునాథపాలెం నూతన కలెక్టరేట్ వద్ద మున్నేరు కరకట్ట నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష చేయనున్నారు. ఖమ్మం రూరల్ ప్రాంతంలోని వెంకటాయపాలెం, కాచిరాజుగూడెం, చింతపల్లి క్రాస్ రోడ్ లో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడంతో పాటు సీసీ రోడ్ల ప్రారంభోత్సవం చేయనున్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రావెళ్ల కృష్ణారావు

**నేలకొండపల్లి, జనవరి 2 మహా:** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు, మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గత పాలకుల వల్ల పది సంవత్సరాలుగా అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలో అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందని, యువత ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకుపోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న రావెళ్ల కృష్ణారావు ను అభినందించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకుపోవాలని సూచించారు. జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



**నేలకొండపల్లి, జనవరి 2 మహా:** స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేలకొండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 2025 సంవత్సరంనకు సంబంధించిన క్యాలెండర్ మరియు డైరీని మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ఎక్కువ మంది పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారికి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయులు సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయులని అంకితభావంతో పని చేస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు అరవింద్ కుమార్, పద్మ, మండల ప్రధాన కార్యదర్శి తోర్తి గురవయ్య, కోశాధికారి జ్యోతి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఎస్ కే నవాబ్ సాహెబ్, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, అరుణ, వేణు,నాగమణి, షాహిన్ మొదలగువారు పాల్గొన్నారు

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

## ఖమ్మంలో సీఎం, మంత్రుల ఫేస్ మాస్కులతో భారీ ర్యాలీ



**ఖమ్మం అర్బన్, జనవరి 2, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగుల క్రమబద్ధీకరణ అమలు కోసం ఖమ్మం జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం నగరంలో 23వ రోజు నిరవధిక సమ్మె నిర్వహించారు. ప్రేవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండు, వైరా రోడ్డు, జడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా ఐటీ హబ్ బస్టాండ్ వరకు సాగింది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి చిత్రాలతో రూపొందించిన ఫేస్ మాస్కులు ధరించి 350-400 మంది వరకు ఉద్యోగులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మహిళా అధ్యక్షురాలు ఎం. విజయలక్ష్మి, సెక్రటరీ లచ్చిరాం కృష్ణ ప్రసాద్, కే. అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ ద్వారా ఉద్యోగుల హక్కుల కోసం కట్టుదిట్టమైన పోరాటం కొనసాగుతుందని స్పష్టమైంది.